జగన్ పథకాలనే చంద్రబాబు కాపీ కొట్టారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న పథకాలను చంద్రబాబు కాపీ కొట్టారని, అమలుకు అవకాశం లేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిలు అన్నారు సోమ వారం నగరంలోని వైయస్సార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. చంద్ర బాబుకు ఇదే కొత్త కాదు ప్రజలకు కొత్త కాదు 2014లోనూ ఇలానే మోసం చేశాడన్నారు. ఉచితంగా సిలిండర్ అని...ముందు మీరు డబ్బు కడితే ఆయన తర్వాత ఇస్తానంటున్నాడు లక్ష మందికి పింఛన్లు కట్ చేశాడు... సిలిండర్ల విషయంలోనూ -5లో

విశాలాంధ్ర
వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 5, నవంబరు 2024 | 8 పేజీలు

ఆర్టీపీపీలో ఖాళీ ఉద్యోగాలకు

నోటిఫికేషన్ ఇవ్వాలి

భూ నిర్వాసితులకు న్యాయం జరగాలి

కరపత్రాల విడుదలలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం ఎర్రగుంట్ల సీపీఐ కార్యాలయంలో ఆర్టీపీపీ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలన్న డిమాండ్తో ముద్రించిన కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి గాలి చంద్ర విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీపీపీ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 98లో ఉన్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలో -5లో

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించండి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి



విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల న్యాయపరమైన చట్ట పరిధిలోని సమస్యలు సత్వరం పరిష్కరించి అన్నమయ్య జిల్లాను ఆదర్శవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను కోరారు అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందని ఆయన అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో కె.మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలి. సమస్య వచ్చిన మరుసటి రోజు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలి. అర్జీదారులతో కలిసి ఫోటో దిగాలి. సమస్యను విచారణ చేయాలి. ఏదైనా నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉంటే నోటీసు ఇచ్చి గడువు తర్వాత ఆ సమస్య తమ పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలి. ఈ సందర్భంగా ఆ మండలానికి సంబంధించి ఎన్ని వచ్చాయి, ఎప్పుడు వచ్చాయి, ఫీల్డ్ కు వెళ్ళారా, విచారణ చేశారా, నోటీసులు ఏమైనా ఇచ్చారా, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నారు తదితరాలలో తాసిల్దారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులందరూ కూడా వారి శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులలో కొన్ని చిన్నమండెం మండలం టీ.చాకిబండ గ్రామం అంపా బత్తిన పల్లె కు చెందిన కే శేఖర్ రెడ్డి తనకు పిఎం కిసాన్ రైతు భరోసా లబ్ధి రావడం లేదని విచారించి వాటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. అలాగే రాయచోటి పట్టణ బోస్ నగర్కు చెందిన పి.రుక్సానా ప్రభుత్వం ద్వారా తనకు మంజూరైన ఇంటి నిర్మాణానికి సిమెంటు కడ్డీలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. పీలేరు మండలం రేగల్లుకు చెందిన టి దేవేంద్ర తను బిటెక్ ఇంజనీరింగ్ కోర్స్ పూర్తి చేశానని, అనుకోకుండా విద్యుత్ ప్రమాదంలో ఒక కాలు రెండు చేతులు తీసేశారని, పూర్తిగా మంచానికి పరిమితం అయ్యానన్నారు. ప్రభుత్వం ద్వారా రూ.15 వేల పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన ఇద్దరు విద్యార్థినులు

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని బాలికల గురుకుల పాఠశాల నందు సోమ వారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతం లో బాలికలు వసతి గృహంలో నిద్రిస్తున్న సమయంలో 8వ తరగతి చదువుతున్న కె.వర్షిణి, ఎమ్.పల్లవిలను పాటు కాటు వేసింది. కానీ ఏదో కుట్టిందని గుర్తించారు. కానీ అక్కడ ఆ సమయంలో ఏది కనిపించక పోవడంతో పాఠశాల సిబ్బంది కూడ పెద్దగా స్పందించలేదు. కానీ ఉదయం -5లో

యథేచ్ఛగా ఇసుక

అక్రమ రవాణా

అడ్డుకున్న రైతులు

మద్దతుగా నిలిచిన సీపీఐ

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వం ఇసుక అక్రమ తవ్వకాలను నిలువరించే ప్రయత్నం చేస్తున్నా మరో వైపు యథేచ్ఛగా ఇసుకను కొంత మంది ఇసుకాసురులు అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఎప్పుడు పడితే అక్కడ ఇసుక తవ్వకాలు సాగిస్తూ మూడు పువ్వులు ఆరుకాయలు అన్న చందంగా వ్యాపారులు వర్ధిల్లుతున్నారు. ఇదంతా అధికారులు చోద్యం చూస్తున్నా రైతులు మాత్రం అడ్డుకునేందుకు సై అంటున్నారు. వేంపల్లి పాపాఘ్ని నది నుంచి అనుమతులు లేకుండా ఇష్టానుసా రంగా ఇసుకను తరలిస్తున్న మాఫియా ను సోమవారం రైతులు అడ్డుకున్నారు. వీరికి సీపీఐ నాయకులు మద్దతు పలకి తోడుగా నిలవడంతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. అక్రమంగా ఇసుకను తరలించే ప్రసక్తేలేదని రైతులు ధర్నాకు -2లో

శానిటేషన్ను తనిఖీ చేసిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని జిన్నా రోడ్డులో శానిటేషన్ను మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పరిశీలించారు. అక్కడ ఉన్న మట్టి కుప్పలను చదరముగా చేయించారు. అదేవిధంగా కోర్టు ప్రాంగణం నందు ఉన్న మట్టి కుప్పలను డోజర్ ద్వారా నేలమట్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

దానాల్లో అన్నదానం మిన్న

విశాలాంధ్ర –రామాపురం : రాయచోటి వాస్తవ్యులు కలమల మౌలాలి జ్ఞాపకార్థంగా ఆయన కుమారు డు కలమల మౌలాలి(చిన్న) ఆర్థిక సహాయంతో బండపల్లి ప్రేమలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు.అనంతరం దాత కలమల మౌలాలి మాట్లాడుతు మా తండ్రి కలమల మౌలాలి గారి జ్ఞాపకార్థం గా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ప్రేమలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు హసీనా పిల్లలు మహా సారా,సన,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

.. అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి) దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పాపాఘ్ని నద నుంచి ఏదో వాళ్ల తాతల ముత్తాల ఆస్తి సంపాదిం చినట్లు పగలు రేయి అనే తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్నారు. ఇసుకను తరలించడం వల్ల నదీపరివాహాన ఉన్న భూములు కోతకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని వారు వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు.

స్పందించిన తహశీల్దార్ : పాపాఘ్నిలో ఇసుక అక్రమ రవాణాపై తహశీల్దార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తరలింపులో రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమ తులు లేకుండా తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రీచ్‌ల నుంచే ఇసుకను తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ఉచిత ఇసుక అవసరమైన వ్యక్తులు కొత్తూరు సమీపంలోని నందిమండలం వద్ద ఉన్న ఇసుకరీచ్‌ల నుంచి తీసుకోవాలన్నారు. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు పట్టుబడిన 9 ఇసుక ట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విడుదల

విశాలాంధ్ర– పులివెందుల: మండల పరిధి లోని నల్లపురెడ్డి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె గ్రామములో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. సోమవారం తుమ్మలపల్లెలో ఆయిల్ బాల్స్ ను మురుగునీటి కుంటల్లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. సింహాద్రి పురం మండలం బలపనూరు గ్రామంలో చేపట్టిన ఇదే కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త ప్రశాంతి ఆశా కార్యకర్త సురేఖ పాల్గొన్నారు కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గంగా దేవి ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, శైలజ, రామాంజనమ్మ, సుదేష్ణ తదితరులు పాల్గొన్నారు.

టార్పాలిన్ పట్టలు పంపిణీ



విశాలాంధ్ర–వీరబల్లి: టార్పాలిన్ పట్టలు సద్వినియో గం చేసుకోవాల ని మండల వెలుగు కోఆర్డినేటర్ ఖాదర్ వలి కోరారు. సోమవారం నాడు మండల రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో పట్టలు పంపిణీ చేశామని, నాణ్యమైన 18 కి 24 సైజు గల పట్ట 1650 రూపాయలకు ఇస్తున్నామన్నా రు. పట్టలు కావలసిన రైతులు మీ పరిధిలోని రైతు మిత్రలను కలిసి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎఫ్. పి.జి.సీసీ గంగాధరం, రైతు మిత్రలు జనమేజయుడు, వెంకటేష్, పాల్గొన్నారు.

ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్‌ను అమలు చేయాలి

విశాలాంధ్ర– కడప రూరల్ : ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవ సాయ కార్మి కులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి పగడపూల మల్లికార్జునలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీ లను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా సమితి అధ్వర్యంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తు న్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు అందించాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వా లని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని, ప్రతి రైతుకి ఏటా 20, 000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, మహిళలకు చేయూత పథకం తక్షణమే అమలు చేయాలని, ఇంటింటికి రక్షిత త్రాగు నీరు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గోకులాలు ఏర్పాటు చేసి పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మునీంద్ర, శ్రీను, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే పరమావధి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర–వేంపల్లి: కార్మికుల సంక్షేమమే పరమా వధి అని ఏఐటీయూసీ డిప్యూ టీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదు ల్లా కార్మిక శ్రేణులకు పిలుపు నిచ్చారు. స్థానిక వేంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఐటీయూసీ అవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన గోడ పత్రాలను సోమవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ శ్రమజీవుల కోసం ఏఐటీయూసీ చేసిన పోరాటాలు, త్యాగాలను, వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. పరాయి పాలనలో ఉన్న భారతదేశ విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐటీయూసీ పాత్రను కార్మిక వర్గంలోకి విస్తృతంగా తీసుకువెళ్లవలసిన అవసరం నేడు ఎంతైయిన ఉందన్నారు. కార్మికుల హక్కులు సాధించుకోవడం కోసం పోరాటాల స్పూర్తిని కార్మిక వర్గానికి అందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం కాని శక్తులు, కార్మికవర్గ వ్యతిరేక శక్తులు, కార్పొరేట్ అనుకూల శక్తులు నేడు అధికారం లో ఉన్నా యని, సంస్కర ణల పేరుతో కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కులను రద్దు చేయడం, వాటి స్థానం లో నాలుగు లేబర్ కోడ్లు అమలు చేయ డం ద్వారా పాలకుల నైజం తేటతెల్లమైందని పేర్కొ న్నారు. రాష్ట్రంలో భవనిర్మాణ సంక్షేమ మండలి పున రుద్దరించి సంక్షేమ మండలి బోర్డు ద్వారా కార్మికుల కు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. మతో న్మాదాన్ని కార్మిక వర్గంలో రెచ్చగొడుతున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. లౌకిక ప్రజాస్వామ్యం కోసం, న్యాయం,ప్రమానత్వం కోసం ప్రతిజ్ఞ చేయాలని కోరారు. కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు పి సుబ్బరాయుడు లో పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ, పరిధిలోని గ్రామాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంస్థ నైపుణ్యాభివృద్ధి గణనపై శిక్షణ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి పర్యవేక్షణలో మండల విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య ఆధ్వ ర్యంలో పంచాయతీలో ఉన్న గ్రామాలలో నైపుణ గణాలు కార్యదర్శులకు సచివాల సిబ్బందిలకు శిక్షణ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరం గయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారితో పాటు ప్రత్యేక శిక్షణ అధికారి సురేష్ పాల్గొన్నారు. శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారులు వెంగమునిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ అభివృద్ధి సంస్థ గణనలను పంచాయతీలో ఉన్న గ్రామాల వారిగా ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క వివరాలను సేకరించి సమాచారాన్ని అధికారులకు తెలపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు గ్రామాలు అభివృద్ధిపై గణాంకాలు ద్వారా డేటాను సేకరించాలని వీటి ద్వారా మన గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ముందడుగు లేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో అన్ని మండలాల ఉన్న పంచాయతీ గ్రామాల వివరాలను సేకరించే విషయంలో అధికారులు చురుగ్గా పనిచేయాలని ప్రతి అధికారి తమ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల వివరాలను సేకరించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆఫీస్ ఏవో మల్లికార్జునరావు, పంచాయతి కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు గోవింద స్వాముల పాదయాత్ర

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం నుంచి గోవింద స్వాములు పాదయాత్ర చేపట్టారు. పంటలు బాగా పండాలని, పల్లెలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోమ వారం మహా పాదయాత్ర ప్రారంభమైంది. గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనం తరం పాదయాత్ర నిడువెల్ల, అగ్రహారం అంకాలమ్మ గూడూరు, బలపనూరు, రాయలాపురం మీదుగా పులివెందుల చేరుకుంది. అయాగ్రామాల్లో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉదయం బలపనూరు వద్ద యల్లప్పగారి శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం బొగ్గుడుపల్లె చేరు కున్న పాదయాత్ర బృందానికి గ్రామస్తు లు ఘన స్వాగతం పలికారు. దుర్గసాని నాగేంద్ర నాథ్ రెడ్డి కుటుంబసభ్యులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. రాయచోటి, పీలేరు మీదుగా ఆదివారం తిరుమల చేరు కొని స్వామి సన్నిధిలో పూజలు నిర్వహిస్తా మని గోవింద స్వాములు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ 20 జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–బద్వేల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కడప జిల్లా 20వ మహాసభలు నవంబర్ 16,17,18, తేదీల్లో కడప నగరంలో ఘనంగా జరగబోతు న్నాయని, విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరుకుంటూ... సోమవారం, బద్వేల్ పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులతో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్ మాట్లాడుతూ మన కడప నగరంలో 20వ జిల్లామహాసభలు 16,17, 18 నవంబర్ 2024న జరుగుతున్నాయి. ఈ మహాసభల కు జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న విద్యారంగ సమస్యల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాల కు ఈ మహాసభలు వేదిక కానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.అనిల్,నాయకులు,తరుణ్ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

నాగేశంను పరామర్శించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర–అట్లూరు: తిరుపతి పట్టణం లోని రష్ హాస్పిటల్ లో కామెర్లు, మరియు పిత్తాశయంలో రాళ్లు తో తరచూ కడుపునొప్పి జ్వరం తో బాధపడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రాష్ట్ర వీఆర్ఏ ల సంఘం అధ్యక్షుడు వేమూలూరు వీఆర్ఏ అయిన నాగేశం విషయం బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలుసుకొని ఫోన్లో పరామర్శించి 20000 రూపాయలు నగదును ఫోన్పే ద్వారా పంపించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నాగేశం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి కూడా పరామర్శించి తమ ద్వారా పదివేల రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించి నాగేశం చికిత్సకు తన సహకారం అందిస్తానన్నారు.

వాలంటీర్లుకు ఇచ్చిన హామీ అమలు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర–మదనపల్లె:– కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు దాటు తున్న నేటికీ వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు జరపడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని గ్రామ/వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మహేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు. .వాలంటీర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం మదనపల్లి సబ్ –కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్, సాంబశివ మాట్లాడుతూ ఈనెల 9న విజయవాడ లో జరిగే వాలంటీర్ల సదస్సులో వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి,వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఫయాజ్, వెంకట శివ, చిరంజీవి, హరిత, దివ్యాలలిత, మమత కవిత స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ అడిక్షన్ అండ్ ఎబ్యూజ్‌పై అవగాహన

విశాలాంధ్ర–రామాపురం : డ్రగ్ ఎడిక్ష న్ అండ్ ఏ బ్యూజ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ట్రాయిజం అధికారి నాగభూషణం అవగాహన కల్పించారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలోని భాస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో సోమవారం డ్రగ్ అడిక్షన్ అండ్ ఏ బ్యూజ్ నెహ్రూ యువ కేంద్ర–కడప సంస్థతో కలిసి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రాయిజం అధికారి నాగభూషణం ముఖ్య అతిథిగాహాజరయ్యారు. అనంతరం విఆర్ పాఠశాల వెంకటరామిరెడ్డి. వెంకటేశ్వరరావు. ప్రసంగకర్తగా వ్యవహరించారు.అనఅనంతరం నాగభూషణం మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వ్యసనం మరియు దుర్వినియోగం సమస్యల గురించి అవగాహన పొందలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల సమస్యలకు ఆకర్షితులై ఉచ్చులో చిక్కుకోకూడదని అన్నారు. దేశానికి ఉపయోగకరమైన నిపుణులుగా మారడానికి బాధ్యతాయుతంగా చదువుకోవాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమానికి ఇంజనీరింగ్ విద్యార్థులతోపాటు ఫార్మసీ విద్యార్థులు కూడా హాజరయ్యారు.

ఎన్నికల హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర –ఒంటిమిట్ట : 2024 ఎన్నికలలో గెలిచిన కూటమి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా జూన్ 12 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 5 కీలకమైన అంశాలకు సంబందించిన దస్త్రాలపై సంతకాలు చేసి హామీ నిలబెట్టుకున్నారు. నిరుద్యోగు లకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేలా మెగా డియస్సి పై తొలి సంతకం, పెన్షన్లు 3000 రూపాయల నుంచి 4000 రూపాయలకు పెంపు ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు, అన్న కాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన హామీల దస్త్రాలపై సంతకాలు చేసారు. అందులో భాగంగా నైపుణ్య గణన కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, అందులో భాగంగా సచివాలయం ఉద్యోగుల ద్వారా నైపుణ్య గణన సర్వే చేయాలనీ నిర్ణయించారు. అందుకోసం ఒంటిమిట్ట మండలంలో నైపుణ్య గణనకి సంబంధించి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులం దరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణని ఇవ్వడానికి హరీష్ రెడ్డి మండల సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని, డిజిటల్ అసిస్టెంట్ అశోక్ కుమార్, రాఘవేంద్ర మండల టిఓటిగా వ్యవహరిస్తారని ఎంపీడీవో బి.సోమశేఖర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి శాంతమ్మ,ఎంపీడీఓ బి సోమశేఖర్, ఈఓ(పిఆర్ ఆర్డి) కెఆర్ ఎంప్రసాద్, మండల సమన్వయకర్త హరీష్ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సిపిఐ

విశాలాంధ్ర –జమ్మలమడుగు : 2024 ఎన్నికల సందర్భంగా కుటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు రైతు సంఘం నాయకులు ప్రసాద్, శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు సోమవారం నాగులకట్ట సచివాలయ అడ్మిన్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు రెండు లక్షల 45 వేల రూపాయలు రుణం ఉన్నది అని అన్నారు.రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాలలో భారీ వర్షాలు వరదలు ముంచెత్తాయి అని తెలిపారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు అని వాపోయారు.రైతులు పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం ఆటకెక్కిందని. రాబోవు బడ్జెట్లో నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఖర్చు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా ప్రభుత్వమే భరించి రైతన్న ఆదుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు నాగేంద్ర,సుమన్, చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో నాణ్యత నియంత్రణపై గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, మదనపల్లె కళాశాల నందు సివిల్ ఇంజనీ రింగ్ విభాగము వారు నిర్మాణంలో నాణ్యత నియంత్రణ పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లోడీ డయాస్, మేనేజర్, శోభాలిమిటెడ్, బెంగలూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తాజా పద్ధతులు మరియు ప్రమాణాలపై అధ్యాపకులు మరియు విద్యార్థులను దృష్టి సారించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా నిర్మాణ నాణ్యత నిర్వహణలో నాణ్యత నియంత్రణ, వినూత్న పద్ధతులు, మన్నిక, సామర్థ్యాన్ని పెంచే ఉత్తమ అభ్యాసాల ను తెలుసు కోవాలని, వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగంలో, ఒక ప్రాజెక్ట్ యొక్క భద్రత, మన్నిక మరియు విజయం కోసం అధిక నాణ్యత ప్రమాణాలను నిర్వ హించడం చాలా అవస రం అని అన్నారు. ప్రాజెక్టులు సకాలంలో, బడ్జెట్లో పూర్తయ్యేలా మరియు అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణం గా ఉండేలా చేయడంలో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. నివాస గృహాల నుండి వాణిజ్య భవనాల వరకు మరియు మౌలిక సదుపా యాల ప్రాజెక్టుల నుండి పారిశ్రామిక అభివృద్ధి వరకు, సమర్థవంతమైన నాణ్యత నియంత్రణ చర్యలు ఉన్నతమైన ఫలితా లకు, ఖాతాదారు దు (క్లయింట్) సంతృప్తి ని పెంచడా నికి మరియు నిర్మా ణ సంస్థలకు మెరు గైన ఖ్యాతిని కలిగి స్తాయి అని అన్నా రు. ముఖ్యంగా నేటి నిర్మాణ పరిశ్రమ లో, నాణ్యత నియంత్రణ ను తనిఖీ చేయడానికి గ్రౌండ్ నుండి నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలా ఇవ్వడం ద్వారా, నిర్మాణ సంస్థలు స్థిరమైన వృద్ధిని సాధించగలవు అని, సురక్షితమైన నిర్మాణాలను నిర్మించగలవు అని అన్నారు. ఖాతాదారులకు విలువను అందించగలవు. నాణ్యత నియంత్రణలో పెట్టుబడి పెట్టడం ఆస్తులను రక్షించడం మరియు ప్రమాదాన్ని తగ్గించడమే కాకుండా పరిశ్రమలో నమ్మకాన్ని మరియు సానుకూల ఖ్యాతిని కూడా పెంచుతుంది. నాణ్యత, అన్నింటికంటే, ప్రతి గొప్ప నిర్మాణాన్ని నిర్మించే పునాది అని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆయన తెలిపారు. ఈ కార్యకమం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ ఆధ్వర్యం లో నిర్వహించినట్లు కళాశాల సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ డా. సోను కుమార్ గుప్తా, డాక్టర్ ప్రియమ్ నాథ్ భౌమిక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పశుగణన పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర–ముద్దనూరు : 21 వ జాతీయ పశు గణన కార్యక్రమమును కొత్తపల్లి గ్రామములో ముద్దనూరు ప్రాంతీయ పశు వైద్య శాల ఇంచార్జి సహాయ సంచాలకులు డాక్టర్ వాసా శ్రీనివాస పర్యవేక్షించడము జరిగినది. గేదెలు, ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కోళ్ళు, పందులు, గాడిదలు, కుక్కలు, పెంపుడు జంతువుల సమాచారాన్ని జాతులవారీగా సేకరించాలని తెలిపారు. పశువులు ఉదయం 11గంటల తర్వాత పశు గ్రాసం కోసం బయటకు వెళ్తాయని, ఉదయమే గణనను ప్రారంభించాలన్నారు.

సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య హాస్పిటల్‌లో వైద్య శిబిరాలు

విశాలాంధ్ర– మదనపల్లె :– మదనపల్లె పట్టణం నక్కలదిన్నె సమీపంలోని సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య హాస్పిటల్ నందు మంగళవారం ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కెటింగ్ హెడ్ పవన్ తెలిపారు. చౌడేపల్లి కి చెందిన సాక్రేడ్ గ్రోవ్, స్వాస్థ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు తీసుకొచ్చి ఉచిత వైద్య చికిత్సలు పొందాలని కోరారు. అదేవిధంగా బుధవారం వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసర్చ్ సెంటర్, స్వాస్థ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరికైనా గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే శిబిరానికి వచ్చేసి ఉచిత వైద్య సేవలు పొందాలని తెలియజేశారు.

సచివాలయ సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఎంపీడీవో కెవి శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు మధ్య వయసుగల వారిని నైపుణ్య గణన నిర్వహించి తద్వారా నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని తెలిపినారు. ఈ సర్వే ద్వారా పరిశ్రమలకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందించవచ్చునని తెలిపి నారు. ఈవో పి ఆర్ ఆర్డి ఎం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి నైపుణ్యం కలవారు ఉన్నారు అసలు ఏ విధమైన నైపుణ్యాలు లేని వారి ఆసక్తి మేరకు ఎటువంటి నైపుణ్యాలు అందించాలనేది తెలుసుకొని తద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలను కల్పించవచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్స్ రెడ్డయ్య రెడ్డి రాజు కాంత్,శివకృష్ణ పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-మదనపల్లె :వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సమాజ్ రాష్ట్ర కోర్ కమిటీ కన్వీనర్ నాగినేని గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏపీవీబీఎస్ నూతన కమిటీ ని నాగినేని గోవిందు, రాష్ట్ర ఎక్సిక్యూటివ్ మెంబర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన బోయలను ఎస్టీలుగా చేరుస్తామని మాయ మాటలు చెబుతున్నారే తప్ప ఇంతవరకు ఆ దిశగా ఒక్క అడుగు కూడా వెరయలేదని మండిపడ్డారు. ఇప్ప టికైనా బోయలను ఎస్టీలుగా చేయాలనే తమ ప్రధాన మైన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని కూట మి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళిక ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బోయ విద్యార్థులను ఎస్టీ లో చేర్చి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, కమ్యూని టీ భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు ధ్రువపత్రా లు అందజేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు..

చక్రాయపేటను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట ను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేటి వాగు ప్రాజెక్టు కూడా త్వరగా పూర్తి చేయాలని అలాగే ప్రభుత్వం పాడి రైతులకు ధరలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం తాసిల్దార్ విజయకుమారికి వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవా రం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన (2024) అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో పెద్దముడియం గ్రామానికి చెందిన ఎస్ అబ్దుల్ రషీద్, చౌటపల్లి గ్రామం, కొండాపురం మండలానికి సంబంధం చి కేశవరెడ్డి, ఎర్రగుంట్ల మండలం నుండి జానకి దేవి, ఉదయభాస్కర్ తన అనుచరులతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ, ప్రజా స్వామ్యం, జాతీయత, సామాజిక న్యాయం, సమానత్వం కలిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని చెప్పారు. 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మహేష్ నాయుడు, వెంకట స్వామి, శివకుమార్ రెడ్డి, సురేష్ ,ఓబయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలంలోని దుమనపల్లి ఎస్సీ కాలనీ నీటి సమస్య రావడంతో కాలనీవాసులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో మండల గ్రాండ్ ద్వారా నీటి సమస్యను పరిష్కరించాలని వైస్ ఎంపీపీ సీ భాషను ఆదేశించడంతో ఆయన దగ్గరుండి ప్రతి ఇంటికి నీటి సరఫరా అందేలా మరమ్మతులు చేపట్టారు.. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు.. పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను గత ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యను పరిష్కరించామన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప జిల్లా అధ్యక్షుడు పందుగోల మణిలు మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వలన వ్యవసాయ కార్మిక పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.వెంకటేష్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం లో ఉన్న గ్రంథాలయ భవనం గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురి కావడంతో పాఠకులు ఇబ్బంది పడు తుండేవారు. దీనితో తాత్కాలికంగా ఇంకో చోటికి మార్చలని సంబంధిత అధికారులు నిర్ణయించడంతో కొండాపురంలోని గ్రామ సచివాలయం సమీపంలో సోమవారం కూటమి నాయ కులు చామల విష్ణువర్ధన్ రెడ్డి నూతన గ్రంథాలయం ప్రారం భం చేశారు. కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి, చామల శ్రీరాములు రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ని కలిసిన గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : తిరుమల తిరుపతి దేవస్థా నం చైర్మన్ గా బిఆర్ నాయుడు నియ మితు లైన విషయం తెలిసిందే.ఈ మేర కు బద్వేల్ నియోజక వర్గం లోని బోవిల్లవారిపల్లెకు చెందిన సాను పు రెడ్డి గోపాల్ రెడ్డి పెద్ద కుమారుడు రామ గోపాల్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు ను సోమవారం హైదరా బాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదరాభిమానాలతో కలిసిన వీరు ఇరువురు చిరకాల మిత్రులు. పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చిన అనంతరం పలు రకాలైన అంశాలపై చర్చించు కున్నారు. కాగా బోవిల్లవారిపల్లెకు చెందిన రామ గోపాల్ రెడ్డి ఆల యాలతో పాటు పలు రకాలైన స్వచ్ఛంద సం స్థలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకు న్నారు.

కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని తెలుగు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహి స్తున్న సభ్యత్వ నమోదు కార్యక్ర మానికి స్వచ్ఛందంగా విశేష స్పందన లభించిందన్నారు. మంగళవారం వెంకటరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఎన్ వి ఎస్ గిరిజన కాలనీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ప్రతి ఒక్కరూ 05958182 రెఫరల్ నెంబర్ తో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగుదేశంపార్టీ అంటే ఒక ధైర్యం, క్రమశిక్షణ లాంటి పార్టీలో సభ్యత్వం ఉందని గర్వంగా చెప్పుకునే నాయకత్వం మనకు ఉందన్నారు. సభ్యత్వం నమోదుతో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిని సఫలం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, చమర్తి ధనంజయరాజు, బసిరెడ్డి హెమేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, చింతల రవీంద్రారెడ్డి,కె సుబ్బరాజు,చమర్తి నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50కోట్లతో శివాలయ నిర్మాణం

వై.కోడూరులో బోలాశంకరుడి ఆలయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో దాతల సహకారంతో పునఃనిర్మించ తలపెట్టిన శివాలయం పనులను రూ. 1.50కోట్లతో పూర్తి చేసేలా ఒప్పందం కుదిరింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన వాణి బాలసుబ్రమణ్యం (ఆచారి) శిల్ప కళామందిరం వారితో ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఏడాది లోపు నిర్మాణం పనులు పూర్తి చేసేలా ఒప్పందం జరిగింది. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అనుకున్న మేరకు పనులు పూర్తి చేయాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సూచించారు. పనులలో భాగంగా పరమ శివుడి శివలింగంతో పాటు అమ్మవారు (పార్వతీదేవి) విగ్నేశ్వరుడి గర్భగుడులు నిర్మించనున్నారు. రాతి ధ్వజస్థంభాన్ని కూడా ప్రతిష్టించనున్నారు. ఇక్కడి పురాతన ఆలయాన్ని ఇటీవల తొలగించి అక్కడే శివాల యాన్ని పునః నిర్మించేందుకు నిర్ణ యించి ఆ మేరకు పనులు ప్రారంభిం చేందుకు చర్య లు తీసుకున్న విషయం విదితమే. నేడో రేపో తాజా పనులకు శ్రీకారం జరుగనుంది. కార్యక్రమంలో మల్లు గోపాల్‌రెడ్డి, మల్లు రంగారెడ్డి, కె.రామ మోహన్‌రెడ్డి, రామిరెడ్డి రాజారెడ్డి, సర్పంచ్ వాసుదేవరెడ్డి, దాసరి భాస్కర్‌రెడ్డి, బంకా నరసింహా రెడ్డి, రామిరెడ్డి పురుషోత్తమరెడ్డి, మల్లు ప్రతాప్‌రెడ్డి, ఎస్.విజయ మోహన్‌రెడ్డి, ఎం.రమణారెడ్డి, ఎస్.నారాయణ రెడ్డి, వై. నాగేంద్రారెడ్డి, మల్లు రాజారెడ్డి, ఉత్తపులుసు కొండయ్య, ఆలయ అర్చకులు గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గుర్రంకొండ: పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని అధికారు లకు సూచించా రు. ఎమ్మెల్యే దృష్టికి మండల నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారు లకు ఆదేశించారు టిడిపి కార్యకర్తలు ,టిడిపి నాయకులు, అధికారుల దగ్గరికి సమస్యలు తీసుకోవస్తే ఖచ్చితం గా పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్, ఎల్లుట్ల మురళి, మూర్తి రావు, జగదీష్ ,మేకల చలపతి, టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ఈఓపీఆర్డీ రంతుల్లయ్య, ఏఓ ఎస్.త్రిమూర్తి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయస్సు వారి విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుత ఉపాధి వివరాలు, నైపుణ్యాలు వంటి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరించా లని ఎంపీడీవో సూచించారు. ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి వివరాలు నమోదు చేయాలని వివరించారు.

నాగేశం ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసిన మంత్రి

విశాలాంధ్ర-అట్లూరు : గత పది రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో తిరుపతి పట్టణంలోని రష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అత్యవసర చికిత్స పొందుతున్న ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశంను ఆదివారం తెల్లవారుజామున సుమారు 2 గంటలు సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఫోన్ ద్వారా పరామర్శించి మాట్లాడి ఆరోగ్య పరిస్థితి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ తరఫున. స్థానిక ఎమ్మెల్యే తరఫున కానీ. లేదా తెలుగుదేశం పార్టీ తరఫున నీకు పూర్తిగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండమని తెలిపారు.

బీఈడీ సెమిస్టర్ల పరీక్షలు ప్రారంభం

తనిఖీ చేసిన వైవీయూ వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ పరిధిలోని బీఈడీ కళాశాలల 2,4 సెమిస్టర్ల పరీక్షలు సోమవారం జిల్లాలోని 16 కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. వైవీయూ వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేఎస్వీ కృష్ణారావులు కడపలోని ఎస్వీ బీఈడీ కళాశాల, శ్రీహరి బీఈడీ కళాశాల కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని 16 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు మొదలయ్యాయని తెలిపారు. ప్రతి కేంద్రానికి అబ్జర్వర్లు ఏర్పాటు చేశామని, హై పవర్ కమిటీ ప్రతినిధులు తనిఖీలు నిర్వహిస్తున్నారని వివరించారు. హై పవర్ కమిటీ సభ్యులు ఆచార్య సునీత, డాక్టర్ రియాజు న్నిసా కడపలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర -మైలవరం : సమాజంలోని యువత సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రమైన మైలవరం లోని గురుకుల బాలికల పాఠశాలలో పోలీసుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఎక్కువగా యువత చరవాణి వినియోగంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన మేరకు మాత్రమే మొబైల్ వినియోగించాలని లేదంటే అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని హెచ్చరించారు. మండలం లోని 5 ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర అనే అంశంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన ప్రతి పాఠశాల నుండి ముగ్గురికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సిఐ చేతుల మీదుగా మొదటి ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందిన అక్షయ, గ్లోరీ, మధులతకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట సావిత్రి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది , విద్యార్థినిలు పాల్గొన్నారు.

నైపుణ్య గణన - 2024 మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-నందలూరు : మండల స్థాయి నైపుణ్య గణన 2024 శిక్షణ కార్యక్రమము సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీ వో సుజాతమ్మ , మండల నోడల్ ఆఫీసర్ పెంచలయ్య హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటా ను తీసుకోవడం జరుగుతుంది, దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీ కి అనుగుణంగా, మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియ జేశారు.

బెల్ట్ షాపు నిర్వాహకులు అరెస్ట్

విశాలాంధ్ర -ముద్దనూరు : రాబడిన సమాచారం మేరకు మండలం లోని మంగపట్నం, ముద్ద నూరు ,నల్ల బల్లె, సొంపల్లె గ్రామాలకు చెందిన నలుగురు టి.రాముడు, వై.మునిరెడ్డి, కె.వరప్రసాద్,బి.రామయ్య లను అరెస్టు చేసి వారి వద్దనుండి 40 బాటిళ్లను స్వాదినపరచుకొని కేసు నమోదు చేశామని సి. ఐ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతాంగ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

నీటిని విడుదల చేసిన టీడీపీ నేత పుత్తా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం మండ లం చదిపిరాళ్ల చెరువు నిండడంతో అధికారులతో కలిసి తెదెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సోమవారం దిగువ కాలువకు నీటిని విడుదల చేశారు. నియోజక వర్గంలోని అన్ని చెరువులను నీటితో నింపి రైతాంగ ప్రయోజనాలను కాపాడడంతో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భం గా ఆయన పేర్కొన్నారు. కరువు మండలాల జాబితాలో జిల్లాలోని పలు మండలాలు కూడా చేర్చాలని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన వివరించారు. ఇటీవల తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరిం చారు. 2025 ఆగస్టు లోపు సర్వరాయ సాగర్ రిజర్వా యర్ పనులు పూర్తయ్యేలా చర్య లు తీసుకోవాలని అధికా రులను పుత్తా కోరారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఎవరన్న ది తమకు ముఖ్యం కాదని పనులు పూర్తి కావడమే తమ ఉద్దేశ్య మని ఆయన వివరించారు. తక్కువ ఖర్చుతో నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని అంతే కాకుండా కడప కార్పొరేషన్ ప్రజలకు నీరందించేదుకు పరిశీలనలు జరపాలని అదికారు లను పుత్తా కోరారు. కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు కందుల శివానంద రెడ్డి

డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కీ. శే. కందుల శివానంద రెడ్డి అందరి హృదయాల్లో చిరస్మరణీయుడని కె ఎస్ ఆర్ ఎమ్ కళాశాల ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో 4వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞతా, విలువలు, ప్రజా సేవే ఆయన ఆస్తి అన్నారు. వారి దృఢమైన న్యాయ కత్వం, మిగతావారికి దిక్సూచిగా అనుసరించ దానికి ఉపయోగమన్నారు, సంస్థ ఉద్యోగుల సమాన త్వం ఐక్యతే ఊపిరిగా జీవించిన శివానంద రెడ్డి నాయ కత్వ లక్షణాలు కలిగిన గొప్ప నాయకుడిని అభివర్ణిం చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి మాట్లాడుతూ కందుల శివానందరెడ్డి మానవాళికి అందించిన సేవలను, ప్రత్యేకించి కడప నగరానికి ఉచిత నీటి సరఫరా, ఉచిత భోజనం, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి కార్యక్రమాలను గుర్తుచేశారు. ఆయన సమాజంలో ఆధ్యాత్మికత, సహాయం, విద్యా ప్రోత్సాహం కోసం చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేని కీర్తి అన్నారు. ఆయన చూపించిన మార్గంలో ముందుకు సాగేందుకు మేమంతా కట్టుబడాలని నిర్ణయించుకుందాం అన్నారు. చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ప్రదాత, వ్యూహాత్మక దృష్టి కలిగిన నాయకుడు, కష్టం నష్టం సమానంగా చూచేవారని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ అధ్వర్యంలో లో రక్త దాన శిబిరాన్ని తొలుత ప్రారంభించారు. మొత్తం గా 250 మంది రిమ్స్, భోగ పార్వతమ్మ వారికి రక్త దానం చేసి అందించారు. శివానంద రెడ్డి ఆత్మ శాంతి కోసం 700 భగవత్ గీత పారాయణం చేయించారు. ఇవి పిసిఈటి 2024 ద్వారా చేరిన మెరిట్ టోరియస్ విద్యార్థులకు, కళాశాల నిర్వహిస్తున్న కేజీ సెట్ 2023 మెరిట్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు ప్రత్యేకంగా స్కాలర్షిప్ పంపిణీ చేశారు. రిమ్స్ లో 'కందుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళ, శుక్రవారాల్లో 350 మందికి తగ్గకుండా అన్నదానం, స్వచ్ఛమైన మంచినీరు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ, ఛైర్మన్ కందుల రాజమోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ. ఎన్. ప్రసాద్, కేఎల్ఎం ప్రిన్సిపల్ డాక్టర్ రత్నమ్మ, కె ఎస్ ఆర్ ఎం మేనేజ్మెంట్ స్టడీస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, వివిధ విభాగద పతులు , డీన్ లు, టీచింగ్ అండ్ నాంటీచింగ్, కల్చరల్ కోఆర్డినేటర డాక్టర్ వీర శంకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డిఏ కూటమి ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద 20వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ఎన్‌డిఏ కూటమి అధికారం చేపట్టి 5నెలలు కావస్తున్న వారికి ఇచ్చిన హామీ అమల్లోకి రాలేదని ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభం అవుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కావున ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం అందజేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా సోమవారం వారు గ్రామ సచివాలయాల నందు పంచాయతీ కార్యదర్శిలను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు వర్షపాతం తక్కువగా నమోదు కావడం మరోవైపు అధిక వర్షాలతో వరదలు రావడంతో అన్ని విధాల రైతులు నష్టపోయారు. పంట సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, పి.వెంకటరమణ, రైతు సంఘం నాయకులు జయంతు, సుదర్శన్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

... నోటిఫికేషన్ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి) జూనియర్ ప్లాంటు అసిస్టెంట్ (జేపీఏ) పోస్టులు 300 పైగా ఖాళీగా ఉన్నా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. 2011 నుండి ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. కొంత మందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా చేర్చుకొని తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మంది భూ నిర్వాసితులు ఎటువంటి ఉద్యోగం, ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని గుర్తుచేశారు. ఉద్యోగాలు కల్పించాలని అధికారులు, న్యాయ స్థానాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా స్పందించడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. భూ నిర్వాసితు లకు ఉద్యోగాలు కల్పిం చాలని లేనిపక్షంలో ఆర్టీపీపీని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చ రించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాసురేష్‌తో పాటు చంద్రశేఖర్, రమణ, నాగేంద్ర, మస్తాన్ పాల్గొన్నారు.

... ఇద్దరు విద్యార్థినులు

(మొదటి పేజీ తరువాయి) 6గంటల సమయంలో గదిలో పాటు కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళన చెందారు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది పామును చంపడం జరిగింది. అప్పటికే బాలికల ఆరోగ్యం కూడ క్షీణించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వర్షిణి అనే బాలిక ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో, పల్లవి అనే బాలిక కడప రిమ్స్ నందు చికిత్స తీసుకుంటున్నారు. ఇద్దరు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విశయం గురించి తెలుసుకున్న జమ్మల మడుగు రెవెన్యూ డివిజన్ అధికారి సాయి శ్రీ పాఠశాలను సందర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుర్రప్ప, ఎంపీడీఓ నాగప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు ఓబులేసు, రామయ్య పాల్గొన్నారు.

...చంద్రబాబు కాపీకొట్టారు

(మొదటి పేజీ తరువాయి) కోతలే అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోం దన్నారు. ఆయన కొడుకుకి బలం లేకపోయినా బలోపేతం చేయాలని తాపత్రయపడుతున్నాడన్నారు. ఒక్క ఎన్నికలో నైనా చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసి గెలిచాడా అని ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నువ్వు రాజధాని పేరుతో సింగపూరు, జపాన్, కజకిస్థాన్..తదితర దేశాలు తిరిగిన వాటికి లెక్క చెప్పండి అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో ఈ 5 నెలల కాలంలోనే అన్ని విధాల ప్రజలు నష్టపోయా రన్నారు. రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును పోగొట్టుకుని తన్నే దున్నపోతును తెచ్చుకు న్నాం అని భావిస్తున్నా రన్నారు. చంద్రబాబు వీటన్నిటినీ కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. నిన్న కూడా రిషికొండ పేరుతో డైవర్షన్ చేసే ప్రయత్నం చేశాడు చంద్రబాబు తన నివాసాల కోసం ప్రజల డబ్బు ఎలా దుర్వినియోగం చేశాడో అందరూ చూసారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, పులి సునీల్ , త్యాగరాజు, వినోద్ కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం : ఇంఛార్జి ఎంపిడిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఇంఛార్జి ఎంపిడిఓ సిహెచ్ నాగార్జు నరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో సోమవారం మండలం లోని సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయిలో నైపుణ్యం గణన 2024 శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్య గణన(స్కిల్ సెన్సస్)ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. త్వరలో చేపట్టబోయే సర్వేలో 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుందన్నారు.దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లా కో ఆర్డినేటర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్హత సర్టిఫికెట్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయ సెక్రటరీ ట్రైనర్ తిరుమలశెట్టి దొరబాబు మాట్లాడుతూ ఆధార్ ఆదారిత ఒటిపి, బయోమెట్రిక్ విధానం ద్వారా సచివాలయ సిబ్బంది విద్యార్హతలను ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొం దించిన నైపుణ్య యాప్ ద్వారా అభ్యర్థుల అర్హత వివరాలను నమోదు చేయడం జరుగు తుందన్నారు. ఎంపిడిఓ సచివాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రబాబు,సచివాలయ సిబ్బంది,ట్రైనర్లు తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జెసిబితో ముళ్ల కంపను తొలగింపు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని తెలుగు గంగ కాలనీ ఆనంద నిలయం నిరా శ్రయుల వసతి గృహం ప్రాంగణం లో పెరిగిన ముళ్ళ కంపను సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ రాజగోపాల్,అర్బన్ ఎస్సై సత్య నారాయణ జెసిపి ద్వారా పరిశుభ్రం చేయించారు, అనేక సంవత్సరాలుగా తెలుగు గంగ కాలనీలో మద్యం బాబులు మందు సేవించి ముళ్లపొదల్లో మద్యం బాటలను వేస్తూ అక్కడ అపరిశుభ్రం చేసిన ఆ ప్రాంతాన్ని సీఐ, ఎస్ఐ సత్యనారాయణ తమ పోలీస్ సిబ్బంది జెసిపి ద్వారా పరిశుభ్రం చేయించారు, ఆ కాలనీ లోని పలువురు ప్రజలు పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, సిఐ రాజగోపాల్, ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ పరిశుభ్రత మనందరి బాధ్యత అని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు.

డెంగు మలేరియా జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి :డెంగు మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బిల్డింగ్ హరిజనవాడ గ్రామంలో ఆయన పర్యటించి ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా,నిల్వ ఉన్న నీటిలో లార్వ పురుగుల ద్వారా దోమలు ఎక్కువైతాయని వాటి వల్ల డెంగు మలేరియా చికెన్ గునియా వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఇంటి ఆవరణలో మురికి నీరు నిల్వనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లలో నీటి తొట్లలో నీటిని ఉంచడం వలన దోమలు ఉంటాయన్నారు. ప్రతి శు క్రవారం డ్రైడే పాటించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నిల్వ ఉన్న మీతో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వై ప్రసాద్ యాదవ్ దేవలంపల్లి డాక్టర్లు నజియా సుమలత ఎంపిహెచ్ఇఓ దేవదానం ఏఎన్ఎంలు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం సభ భవనం నందు సోమవారం మధ్యాహ్నం నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య మాట్లాడుతూ 15 నుంచి 59 సంవత్సరాలు వయసు కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి నైపుణ్య ఆప్ నందు నమోదు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ యాప్‌లో నమోదైన ప్రతి ఒక్కరికి వారు కోరిన విధంగా ప్రభుత్వం తరపున ఉచిత శిక్షణ,ఉపాధి కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ ఆర్ టి ఉషారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో కలిసి పని చేద్దాం -ఎమ్మెల్యే నల్లారి కిషోర్

విశాలాంధ్ర- పీలేరు : ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేసి అభివృద్ధిని సాధిద్దామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ సమావేశ భవనంలో మండల స్థాయి అధికారు లతో పాటు సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెదేపా సీనియర్ నాయకులు కంభం నిరంజన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, కృష్ణా రెడ్డి, వల్లిగట్ల వెంకట్రమణ, కోనూరి చంద్రమౌళి తదితరులతో కలిసి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేద్దామన్నారు ఇందు కోసం అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు గత ప్రభుత్వంలో మాదిరి ఏక పక్ష నిర్ణయాలు ఏవీ వద్దన్నారు. ఏ పని చేసినా సమన్వయంతో అం దరం కలిసి ముందుకెళ్లామని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి తెదేపా లక్ష్యమన్నారు ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు చేరే విధంగా పనిచేయాలన్నారు. ఇప్పటికే దీపావళి నుంచి సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత సిలిండర్ పథకం ప్రారంభమైందన్నారు.వివిధ పనులపై నిత్యం ప్రభుత్వ కార్యా యాలకు వచ్చే ప్రజలకు సకాలంలో పనులు చేసి పెట్టాలన్నారు అధికారులు ఏ పని చేసినా నిశితంగా పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటేనే చేయాలన్నారు ఏ పేద వాడికి నష్టం జరగకూడదన్నారు. తెదేపా మండల స్థాయి సమావేశంలో మాజీ విండో అధ్యక్షుడు ద్వారకనాథరెడ్డి, శేషాద్రిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి పులి నరేంద్రకుమార్ రెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా నాయకులు బొక్కసం రామకృష్ణ, పీవీ నారాయణ, ఆనంద్, మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా, మురళి, సైదా, రామచంద్ర, కాలనీ రమేష్, రాజగోపాల్, డిష్‌బ్రదర్స్, సుధాకర్రెడ్డి, చాను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో వి.జి ఆఫీసు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప ఆర్సీఎమ్ మేత్రాసనములో అతి పెద్దదైన పోరుమామిళ్ల డీన్ నందు వికార్ జనరల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకుడు సగిలి జాకోబ్ కడప ఆర్సీఎమ్ పీఠాధిపతులకు విజ్ఞప్తి చేశారు. ఆయన పోరుమామిళ్లలో మీడి యా సమావేశంలో మాట్లాడుతూ కడప తర్వాత పోరుమామిళ్ల డీన్ పరిధిలో అధికంగా క్రైస్తవులు ఉన్నార న్నారు. మేత్రాస నంలో ప్రతి విచారణలో 3 సంవత్స రాలకు ఒక సారి విచారణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. వికార్ జనరల్ కార్యాలయం ఇక్కడ ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. ఇక్కడ ఉన్న నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని, ఉచిత కంప్యూటర్ శిక్షణ కల్పించాలనిడిమాండ్ చేశారు. ప్రధా నమైన విచారణలో మహిళలు అభివృద్ధి కొరకు టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. తల్లి దండ్రులు లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆదుకోవాలని కోరారు. పెద్ద విచారణ లో కళ్యాణ మండపం నిర్మించి,సంవత్సరం నకు ఒకసారి ఉచిత వివాహాలు జరిపించాలని, గ్రూప్ 1,గ్రూప్ 2, చదివే విద్యార్థుల కు, కౌన్సెలింగ్ కు పోయేవారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గ్రామ ఉపదేశులకు 3 వేలు, పెద్దఉప దేశులకు 8 వేలు జీతాలు అందిం చాలని, వ్యవసాయ పనులు చేసుకునే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని, ఇంగ్లీషు మీడియం చదివే పిల్లలకు 50 శాతం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి విచారణలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిం చాలని కోరారు. అనంతరం విచార ణ కమిటీలు ఎన్నుకున్నారు. పోరు మామిళ్ల విచారణ కమిటీ కన్వీనర్‌గా సగిలి జాకోబ్, పి.నరసింహులు, ఎం.పిచ్చయ్య, బి.కోడూరుకు అనిల్ (రాజు), టెకూరుపేటకు వి.బాలుడు(ఏసురత్నం) లను ఎన్నుకున్నారు. తదుపరి కార్యాచరణ త్వరలో అమల్లోకి తీసుకొస్తామన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు :రెవిన్యూ ఇన్స్పెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మిదేవి ఆక్రమణ దారులను హెచ్చరించారు. అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణరాజుపోడు గ్రామ సమీపం లోని అరుంధతివాడ దగ్గర గుండాలేరు వద్ద వెంకటయ్య ఆక్రమించి కడుతున్న షెడ్డును తొలగించి అతనిపై విచారణ చేపట్టామని రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మిదేవి తెలిపారు.ప్రభుత్వ అనుమతి లేకుండా భూములను ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు.ఆక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆక్రమణ దారులను హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరు ప్రభుత్వ భూమిలో ప్రవేశించరాదని బోర్డు నాటామన్నారు. ఆర్ఐ లక్ష్మిదేవి, విఆర్ఏ లు తేజ, సుధీర్ ఆక్రమణలను తొలగించామన్నారు.

నేడు మండల స్థాయి అధికారుల సమావేశం

విశాలాంధ్ర - పీలేరు : నేడు మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విచ్చేస్తారని స్థానిక ఎంపీడీవో తెలిపారు ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

మతపరమైన ప్రదేశాలకు విద్యుత్ కేటగిరీలు మార్చడం తగదు

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు మండలంలోని అన్ని మతపరమైన ప్రదేశాలు అయిన దేవాలయాలు మసీదులు,, మద్రాసాలు దర్గాలు,, చర్చిలు ప్రస్తుతం విద్యుత్ కేటగిరీలకు ఎక్కువగా విద్యుత్ చార్జీలు రావడం, ప్రస్తుతం కేటగిరీలను తొలగించి కేటగిరి నాలుగు చేయడం తగదని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ శాఖ అధికారులు మతపరమైన ప్రదేశాలలో కేటగిరీలను మార్చి చార్జీలు ఎక్కువగా వసూలు చేయడం తగదన్నారు. ఇందుకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పాత కేటగిరీలను ప్రవేశపెట్టాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, వార్డుమెంబర్స్ అబిద్,,పర్మాష్ విక్టరీ వెంకటరమణ రెడ్డి ,, సాంబ శివ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రమణ,పాల్గొన్నారు.

యువతకుజీవనోపాధినైపుణ్యాలపైసర్వేసక్రమంగా నిర్వహించండి :తాహ సిల్దార్ భీమేశ్వరరావు

విశాలాంధ్ర- పీలేరు : యువతకు జీవనోపాదిని కల్పించడానికే వారి నైపుణ్యాలపై సర్వే నిర్వహించడం జరుగుతుందని పీలేరు తాహసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యా లయంలో తన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ సెన్సస్ ఏపీ సర్వే పేరిట మండలంలోని వీఆర్వోలు డోర్ టు డోర్ తిరిగి కుటుంబ సభ్యుల్లో ఉన్న నైపుణ్యాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు సర్వేని ఏవిధంగా చేపట్టాలి. వివరాలను ఏవిధంగా సేకరించవన్న అంశాలను తెలియజేశారు సర్వేలో కుటుంబీకుల నుంచి ఏఏ వివరాలు సేకరించాలి, ఆ కుటుంబంలో ముఖ్యంగా నిరుద్యోగి ఉంటే వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు అదేవిధంగా సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులను, భూ సమస్యల మీద వచ్చి అర్జీదారులను తిప్పుకోకుండా సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యువతా... ఓ శక్తిగా మారాలి.."లా" చదివి ఊరికి రక్షణగా నిలవాలి

అన్యాయాన్ని ఎదిరించండి..సగిలి జాకోబ్, న్యాయ వాది జాలా ప్రభాకర్, లెక్చరర్ నరసింహులు పిలుపు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : దళిత జాతిలో పుట్టిన యువతా అన్యాయాన్ని ఎదిరించి నీకు, నీ కుటుంబానికి, పుట్టిన ఊరికి ఒక శక్తి వంతమైన రక్షణ కవచంలా నిలవాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకుడు సగిలి జాకోబ్, ప్రముఖన్యాయ వాది జాలా ప్రభాకర్, లెక్చరర్ నరసింహులు పేర్కొన్నారు. పోరుమా మిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవ నంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాదిగ యువత చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుతసమాజంలోయువత అన్నింటినీ వదిలి సెల్, కుకనెక్ట్అయ్యి చేయాల్సిన కర్తవ్యాన్ని మరచిపోతున్నారన్నారు. కాలాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారన్నారు. నిర్మాణాత్మకమైన ఆలోచనలు, ప్రణాళికను ,కుటుంబ అభివృద్ధి కి ఆలోచ నలు చేయాల్సిన అవసరం ఎంతై నాఉందన్నారు. శరీరానికి, మనసుకు అధికారివి నీవే, పేదవారికిన్యాయం కల్పించమని రాజ్యాంగంచెబు తోందని, నీవు ఆవిదంగా ఉన్నావా అనిప్రశ్నించారు. నీజాతికోసం, ఊరు కోసంపాటుపడి నిజమైన నాయకుడిగా ఉంటావన్నారు. నీకు నమ్మకం కలిగిఉంటేదేనినైనా సాధిస్తావన్నారు. యువత ప్రపంచ మణికిరీటం అన్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని సమాజాన్ని నడిపించే నాయకుడివి కావాలని పిలుపు నిచ్చారు. చదువులో పెయిల్ అయ్యామని భాదపడొద్దని, అదే నీ విజయానికి పునాది మెట్టన్నారు. సాదించేంత వరకు విస్మరిం చొద్దన్నారు. సమాజానికి సేవ చేయాలిఅందరిని ప్రేరేపించేలా,ఉద్ధరించేలా ఊరిలో ఒకరినైన "లా" చదివించాల న్నారు. లా కున్న శక్తి, రక్షణ, బలం దేనికి లేదన్నారు. గ్రామంలో ఏవైనా సంఘటనలు జరిగితే క్లుప్తంగా పిర్యాదు ఉండాలన్నారు. మాదిగ జాతి లో ఇంతవరకు ఐఎఎస్ లు, ఐపీఎస్ లు లేకపోవడం దౌర్భాగ్య మన్నారు. ఏదైనా కేసు పెట్టేముందు ఆలోచించాలి కేసులు పెట్టాక రాజీ కావద్దన్నారు. రాజీ పడి అభాసుపా లుకావొద్దన్నారు. ఎస్సి, ఎస్టీ, అట్రాసిటీ కేసుల్లో ఉన్నది ఉన్నట్లు రాయాలన్నారు. "లా" చదువుతామంటే మేము సహాయం అందిస్తామన్నారు. నీ జాతికి అన్యాయం జరిగితే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. చనిపోయేది ఒకసారి మాత్రమే అది సమాజం కోసం చనిపోదామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పిచ్చయ్య, రాజు, ఏసురత్నం, విజయకుమార్, ఆర్.ప్రసాద్ యువకులు హాజరయ్యారు.

టీడీపీ సభ్యత్వం తప్పక తీసుకోండి

విశాలాంధ్ర-చెన్నూరు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రతి కార్యకర్త తప్పక తీసుకోవాలని మండల క్లస్టర్ ఇన్చార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రామన పల్లెలో టీడీపీ సభ్యత్వాలు నమోదు చేశారు. దాదాపు 300 సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యత్వంతో పాటు బీమా కూడా ఉంటుందని అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే కుటుంబానికి ఎంతో కొంత ఆసరా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారని మన నాయకుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాలతో సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం, ఐటీడీపీ ఛాంపియన్ మణికంఠ, బూత్ ఇన్ఛార్జి భవానీ ఆచారి, ముండ్ల నరసింహారెడ్డి, మణికంఠరాజు, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోతిరెడ్డి నాగార్జునరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అమెరికాలోని అట్లాంటాలో గ్రేటర్ అట్లాంటా తెలుగు అసోసియేషన్ వారు దీపావళి వేడుకల్లో అతిథిగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పిఆర్అండ్ ఆర్డి ఏపీని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లాంటాలోని తెలుగువారు దీపావళి పండుగ పురస్కరించుకొని సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి. భూపాల్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి సత్యనారాయణరెడ్డి, గిరీష్ రెడ్డి, శివ, రమేష్ రవీంద్ర ఇంకా కొందరు నాగార్జున రెడ్డిని సన్మానించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోవడం ఇక్కడ ఉన్న వైసిపి అభిమానులు, నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన నవరత్నాలకు పూర్తిగా అమలు చేయడం సచివాలయ వ్యవస్థను పూర్తిగా అమలుపరచడం నాడు నేడు ద్వారా ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఆరోగ్యశ్రీ 25 లక్షలు వరకు పెంచడం జరిగిందన్నారు. ఇంత మంచి పని చేసిన జగనన్న ఎలా ఓడిపోయారని ఈవీఎంలులో మోసం జరిగిందని అందరూ అనుమానం వెలబుచ్చారు. ఓటమికి గల కారణాలు జగనన్న విశ్లేషించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న ను చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు వారు అన్నారు.

అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలలో 20000 జమ చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు రైతుల ఖాతాలో ఇంకా జమ చేయలేదని వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి లోని సచివాలయాలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు, విఆర్వోలకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ లో భాగంగా పంట నష్టపోయిన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో 20వేల రూపాయలు జమ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11 జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్ కు వినతి పత్రాలు సమర్పించి 20న గ్రామ సచివాలయాల వద్ద నిరసన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డి షబ్బీర్ మహబూబ్ బాషా రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకులకు శిక్షణ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ కార్యలయం సోమవారం బద్వేల్ మండలానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయ కులు తో సమీక్ష, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధవారంలో ప్రయోజన కర రీతిలో నిర్వహించాలని ఆదేశించారు. చీడ పీడలు ఉధృతిని సీఎల్ఎస్ ఆప్ ద్వార ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయండి. సిఎం ఆప్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ ధరలను అప్లోడ్ చేయాలి. పంతకొ త ప్రయోగాలను శాస్త్రీయంగా సకాలంలో రైతుల భాగస్వామ్యం తో నిర్వహించాలి.రైతు సేవా కేంద్రం లో అన్ని రకాల ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులొ ఉండాలి.డ్రిప్ ఇరిగేషన్ కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలి.రైతుల విజయ గాథలను ఫోటోలతో సహా డాక్యుమెంట్ చేసి రైతు సేవా కేంద్రం లో ప్రదర్శించాలి. వినూత్న వ్యవసాయ పద్ధతుల ను, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు ఆచరించేలా చూడాలి. వీలైనంత వరకు బీడు భూముల లేకుండా ఏదో వొక పంట సాగు అయ్యేలా రైతులకు అవగాహన కల్పించటం మన బాధ్యత అని తెలిపారు..రైతులు కొని వినియోగించే విత్తనాలు, ఎరువులు నమూనాలు సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం బద్వేల్ మార్కెట్ యార్డు లోని నాణ్యత పరీక్ష కేంద్రం కు పంపి ఫలితాలను ఉచితంగా రైతులకు అందించాలి. రిజిస్టరు ల నిర్వహణపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కే చంద్ర మోహన్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, కార్యాలయ సిబ్బంది గైబు వలి, చంద్రకళ పాల్గొన్నారు.

విద్యార్థుల అపార్ ఆధార్ నమోదు పై ప్రత్యేక సమావేశాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ ఆధార్ నమోదు కార్యక్రమం పై ప్రత్యేక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్లు అందజేయాలని రెవెన్యూ, అంగన్వాడి,ఆధార్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులకు తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి అపార్ ఆధార్ పుట్టిన తేదీ కచ్చితంగా ఉండేటట్లు చూడాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారంలోపు అపార కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు పెట్టకుండా పుట్టిన తేదీ కుల ధృవీకరణ పత్రాలు త్వరగా తినే విద్యార్థులకు అందజేయాలన్నారు. ఆయా పాఠశాలల గ్రామాలలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అపార ఆధార్ తో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో నమోదు అయిన పుట్టిన తేదీలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. అనంతరం మండల టిడిపి నాయకుడు యనమల మదనమోహన్ అధికారుల సమావేశాలలో గ్రామాలలో తాగునీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెడిపోయిన బోర్లను మరమ్మతులు చేసి గ్రామ నీరు సమస్య తీర్చాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రే నాయక్, అంగన్వాడి సూపర్వైజర్లు దాద్బి,తులసమ్మ ఆర్డబ్ల్యూఎస్ అధికారి కిషోర్ దళిత వేదిక అధ్యక్షుడు ఓబులేసు శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్

విశాలాంధ్ర-సుండుపల్లి :రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా నైపుణ్య గణన (స్కిల్స్ సెన్సెస్) నైపున్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి, నైపున్యభివృద్ధి సంస్థ సిబ్బందికి, ఉపాది కార్యాలయం సిబ్బందికి నైపుణ్య గణన - 2024 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వేలో 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకుంటారు. తద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీ కి అనుగుణంగా, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజేశారు.గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా మండలంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి మరియు బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 10 నుంచి 25 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుంటే తొందరగా పూర్తవుతుందన్నారు ఉదయం సెక్రటరీ లు వెల్ఫేర్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు విలేజ్ మహిళా పోలీసులు ఎనర్జీ అసిస్టెంట్లు కు మధ్యాహ్నం వీఆర్వోలు అగ్రికల్చర్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఏఎన్ఎం లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్యూటర్లు లవకుమార్,శివకుమార్ అవగాహన కల్పించారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-సుండుపల్లి : రేపు రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కడప సాయి నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు తెలిపారు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించి కంటి లోపాలు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు కంటి శుక్లాలు ఉన్న ఆపరేషన్లకు ఎంపికైన వారిని కడప ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తారని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పక తీసుకురావాలని వారు తెలియజేశారు ఈ మేరకు కరపత్రాలు మైకుద్వారా ప్రచారం నిర్వహించారు.

అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు పట్టణ పరిధి లోని పొద్దుటూరు రోడ్డు లో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అనంతరం మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ ప్రారంభించారు.మైదుకూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉంది.మైదుకూరు నియోజక వర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబో తున్నాం అన్నారు. అన్న క్యాంటీన్ లో ఉదయం 350 మధ్యాహ్నం 500 సాయంత్రం 200 మందికి ఆహారం అందించడం జరుగుతుంది.ప్రజల అవసరాన్ని బట్టి మరింత పెంచేందుకు ఫౌండేషన్ వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, బి ఎన్ శ్రీనివాసులు, బి పి సుధాకర్,ఏ పీ రవీంద్ర, 16 వార్డు 14 వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుల శివానందరెడ్డి సేవలు చిరస్మరణీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: నిరాడంబరకు నిస్వార్థతకు విద్యా దాతకు మారు పేరుగా నిలిచిన కీర్తిశేషులు కందుల శివానందరెడ్డి చిరస్మరణీయుడు అని పిసిసి మీడియా సెల్ చైర్మన్ తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లిలో సోమవారం నిర్వహించిన కందుల శివా నందరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తులసి రెడ్డి మాట్లాడుతూ కందుల శివానందరెడ్డి జీవితంలో మనిషి ఆచరించవలసిన ముఖ్యమైన అంశాలన్నింటినీ ఆచరించి పరిపూర్ణ మనిషిగా నిలిచాడని పొదుపుకు సహజీవనానికి మారుపేరుగా కందుల శివానందరెడ్డి నిలబడ్డారని పేర్కొన్నారు జిల్లాలో విద్యాలయాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి విద్యా దానము చేశారని వారందరూ నేడు ఎన్నో ఉన్నత పదవుల్లో ప్రజాసేవ చేస్తున్నారని విద్యాదాతగా రాజకీయ నాయకుడిగా పారిశ్రామిక వేత్తగా కందుల శివానందరెడ్డి నూరు శాతం న్యాయం చేశారని అటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని అన్నారు ఆయన డైమండ్ జూబ్లీ జయంతి వేడుకల సందర్భంలో ఈ విధంగా నాలుగవ వర్ధంతి నిర్వహించుకోవడం బాధాకరమని అటువంటి వ్యక్తి తమను వదిలి వెళ్లడం దురదృష్టమన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథి రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ ఎఫ్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలి

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండలం లోని 14 సచివాలయాల్లో ప్రతి సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని రెండు రోజులు పాటు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధికారుల అనుమతితో మండల, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీలోని రెండు రోజులు పాటు ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రజలకు ఆధార్ కార్డు తప్పులు సడలింపు చేసేందుకు విద్యార్థుల యొక్క పేరులో ఇంటిపేరు వారి పేర్లు తప్పుడు నమోదులో ఉన్న వాటిని సడలింపు చేసేందుకు అధికారులు అనుమతి కల్పించాలని ప్రతి సచివాలయం పరిధిలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అంతలోనే మీ గ్రామ పంచాయతీలో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అందులో భాగంగా మల్లెపల్లి, పలుగురోళ్లపల్లె గ్రామ పంచాయతీలలో కార్యక్రమంలో ఆధార్ ప్రత్యేక అధికారి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించండి : సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో కడప అర్బన్ ,కడప రూరల్, వేంపల్లి, ముద్దనూరు, మైదుకూరు, దువ్వూరు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు స్థలాలు, నిధులు కేటాయించి స్వంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం దస్తావేజు లేఖరుల ప్రాంగణం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లా రిజిస్టర్ కార్యాలయం 1864 వ సంవత్సరంలో నిర్మించటం జరిగిందని 2001 సంవత్సరంలో వచ్చిన వరదల కారణంగా కార్యాలయం డ్యామేజ్ అయిందని మార్చడం జరిగిందన్నారు. కడపలో అర్బన్, రూరల్ ఆఫీసులుగా 2007లో విభజించిన తరువాత ఇప్పటివరకు అర్బన్ ,రూరల్, డిఐజి కార్యాలయాలు అన్నీ బాడుగ భవనాలలో కొనసాగుతున్నాయని లక్షలాది రూపాయలు బాడుగలు చెల్లిస్తున్నారని దీని వలన ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అన్నారు. సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సంపాదించేటువంటి రిజిస్టర్ కార్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించాలని అనేకమార్లు జిల్లా అధికారులకు గత , ప్రస్తుత ప్రభుత్వాధినేతలకు విన్నవించినప్పటికీ ప్రయోజనం సున్నాగా కనబడిందని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు ప్రభుత్వంతో చర్చించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నిధులు కేటాయించి స్వంత భవనాలు నిర్మించి ప్రభుత్వానికి గండిపడుతున్నటువంటి బాడుగల మొత్తాలను ప్రభుత్వానికి ఆదాయంగా సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో జిల్లా రిజిస్టార్ కార్యాలయము, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయము, కడప అర్బన్, రూరల్, వేంపల్లి ,ముద్దనూరు, మైదుకూరు, దువ్వూరు కార్యాలయాల నిర్మాణం చేపట్టకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల సాధన సమితి ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నర్రెడ్డి గంగిరెడ్డి నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా వీరపునాయనిపల్లి మండలం గోనుమాకుల పల్లి గ్రామానికి చెందిన నర్రెడ్డి గంగిరెడ్డి (85 సంవత్సరాలు) సోమవారం నేత్రదానం చేశారు. ఆయన మరణించడంతో భార్య లీలావతమ్మ, కుమారులు శివప్రసాద్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, కుమార్తె క్రిష్ణ తులశమ్మ, కోడళ్ళు పద్మావతి,సావిత్రి, అల్లుడు ప్రభాకర్ రెడ్డిలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్ర దానం పై అవగాహన కలిగి 9966 50 9364 లేదా 7093 204537 లకు సమాచారం ఇచ్చి నట్లు అయితే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేస్తే అంధత్వం తో బాధ పడుతూ ఈ లోకాన్ని చూడలేని అంధులకు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా మరో ఇద్దరి కళ్ళలో జీవించేలా చేసే బృహత్కార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం గా ప్రతి కుటుంబం ఈ నేత్రదానం కార్యక్రమం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకుని అంధ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్ర దానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

లాభదాయకం.. పుట్టగొడుగుల పెంపకం

విశాలాంధ్ర-పులివెందుల: పుట్టగొడుగుల పెంపకం లాభదా యకంగా ఉంది. శాఖాహారం, మాంసాహారానికి మధ్యస్థంగా ఉండటంతో వీటిని చూడగానే ఈ ఒక్కరికి తినాలనిపిస్తుంది. ప్రకృతి పరంగా కూడా ఇవి లభిస్తాయి. పుట్ట మీద మొలవడం గొడుగు ఆకారంలో ఉండడం వల్ల వీటికి పుట్టగొడుగులు అనే పేరు వచ్చింది. వీటినే ఆంగ్లంలో మష్రూమ్స్ అని పిలుస్తారు. వీటి ఉత్పత్తి ఎక్కువగా చిత్త కార్తె లో ఉంటుంది. ఇవి ఉరుముల ఆధారంగా పుట్టల వద్ద మొలుస్తాయి. వాతావరణంలోని తేడాలను బట్టి ఇవి జీవిస్తాయి. వీటి పరిమాణం వీటిలోని సిద్ధ బీజాలపై తలపై ఆధారపడి ఉంటాయి. ఇవి భూమి లోపల లోతును బట్టి వాతావరణ పరిస్థితులను అనుసరించి మారుతూ ఉంటా యి. ఈ పుట్టగొడుగులు చాలా రకాలుగా ఉంటాయి. వీటిలో విషపూరితమైన జాతులు అనేకం ఉన్నాయి. ఇవి విత్తనాలు లేని మొక్క జాతికి సంబంధించినవి. కుళ్లిపోతున్న పదార్థాలు ఉన్నచోట పెరుగుతుంటాయి. కాబట్టి పుట్టగొడుగులు అంటే ఒక రకమైన ఏహ్యాభావం ఉండడం సహజం. ఇవి శాఖాహారానికి మాంసాహారానికి మధ్యస్థంగా ఉంటాయి. వీటిలో ఉన్న పోషక పదార్థాలు ఔషధ గుణాలు ప్రాంతంలో వాతావర ణంలో వీటి పెంపకం జరుగుతుంది. అందరూ తినగల ఆహారం కూడా. వీటిని ఆహార ప్రియులు మాంసాహారంతో సమానంగా పోలుస్తారు. వర్షాకాలంలో గొడుగులు కృత్రిమ పరంగా సాగవుతాయి. మష్రూమ్స్ ఏడాది పొడుగునా లభించినప్పటికీ సహజంగా వచ్చే పుట్టగొడుగుల కోసం మాత్రం ముసురు వానలు కురవాల్సిందే. వానాకాలం లో పుట్టల మీద మొలిచే ఈ గొడుగులు రుచి లో సాటి లేని వని ఆహార ప్రియులు చెబుతున్నారు. వీటిలో సం బంధించిన పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో యదేచి గా సంచరిస్తూ డీఎన్ఏఎన్ దెబ్బ తీస్తూ, గుండె జబ్బులు, క్యాన్సర్లకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను ఇవి సమర్థవంతంగా ఎదుర్కొంటాయి. పుట్టగొడుగుల్లో 90 శాతం నీదే ఉంటుంది సోడియం ఉండదు భాష్పం లభిస్తుంది కొవ్వు పదార్థం తక్కువగా ఉండి తిరుగుతానన్న భయమే ఉండదు. రక్తపోటుకు గొడుగు బరువు తగ్గాలని అనుకునేవారు పుట్టగొడుగులను ఎక్కువ గా తినడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రతిరోజు ఇవి మార్కెట్లో వస్తాయి. సాంకేతిక పరిజ్ఞా నం అందుబాటులోకి వచ్చిన తరువాత ఉద్యమ పరంగా వీటి ఉత్పత్తి ఎక్కువగా జరుగుతోంది. గతంలో చిత్తకార్తెలో ఉరుములకు లభించే పుట్టగొడుగులు నేడు యాంత్రికంగా తయారు చేస్తున్నారు. చిన్న కుటీర పరిశ్రమలుగా ఏర్పడి వాటిని తయారు చేసి జీవనం సాగించేవారు ఉన్నారు. ప్రభుత్వం స్పందించి ఇటువంటి వారికి బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలు అంది స్తే ఎన్నో కుటుంబాలకు లబ్దిచేకూరే అవకాశం ఉంది. ఉపాధి కల్పించినట్లుగా ఉంటుంది.

కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11న కడప కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆవిష్కరించారు. కార్యక్రమం లో సంఘం జిల్లా కార్యదర్శి కె.లింగన్న తో పాటు లీలాకృష్ణ, కొండయ్య, రంగ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం ఇవ్వాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పలు వార్డు సచివాలయాల్లో కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 20వేలు తక్షణం ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డితో పాటు గంగాసురేష్, చిన్నపురెడ్డి, వెంకట రాముడు, మస్తాన్, రాఘవ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పెటియాం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444